# SSC PUBLIC EXAMS – TELANGANA STATE

## MODEL PAPER-3

**SUB : తెలుగు ప్రథమభాష** **Class: X** **Paper-II**

**Time : 2 hours 45 min** **Max. Marks : 40**

**సూచనలు :**

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి. అర్థం చేసుకోండి. మిగతా 2.30ని॥ల సమయంలో జవాబులు రాయండి.
2. అన్ని ప్రశ్నలకు జవాబులను, జవాబు పత్రంలోనే వ్రాయాలి.

## Part-A

**II అవగాహన-ప్రతిస్పందన (చదవడం-అవగాహన చేసుకోవడం) (20 మార్కులు)**

**అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5**

పంపాసరోవరం ప్రాంతం పరమరమణీయంగా ఉంది. ప్రకృతి తన అందాలను ప్రదర్శిస్తున్నట్లుగా ఉంది. కాని శ్రీరాముని మనసును మాత్రం సంతోష పెట్టలేక పోయింది. పైగా సీతెడబాటు ఆవేదన అనే అగ్నికి ఆజ్యం పోసినట్లుగా శ్రీరాముని బాధను మరింత పెంచింది. లక్ష్మణుడు ఊరడించాడు. "అన్నా ఈ దైన్యాన్ని వదులు. అదే మనకు మేలు చేస్తుంది. చేసిన ప్రయత్నం విఫలమైనప్పుడు, సంపదలను పోగొట్టుకున్నప్పుడు అధైర్యపడకుండా ప్రయత్నంచేస్తే మంచి ఫలితముంటుంది. ఉత్సాహమే బలం. ఉత్సాహమున్నవానికి అసాధ్యమనేది లేదు. మన ప్రయత్నాన్ని కొనసాగిద్దాం, వదినెగారు తప్పకుండా లభిస్తారు'' అని ధైర్యం చెప్పాడు.

1. పంపాసరోవర ప్రాంతం ఏవిధంగా ఉంది.
2. శ్రీరామునికి ధైర్యం కలిగె మాటలు ఎవరు చెప్పారు
3. 'అగ్నికి ఆజ్యం పోసినట్లు' అంటే ఏమిటి?
4. రామలక్ష్మణులు ఎవరికోసం వెతుకుతున్నారు?
5. ఈ పేరాకు 'శీర్షిక' పెట్టండి

**ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలు తయారు చేయండి. 5×1=5**

తెలంగాణను పాలించిన రాజవంశాలలో కాకతీయులు చిరస్మరణీయులు. కాకతి వంశ మూలపురుషుడు. కాకతీయులలో ప్రసిద్ధి చెందిన మొదటి రాజు ఇతడు. ఆ వంశంవాడైన మహాదేవరాజు కుమారుడు గణపతిదేవుడు క్రీ॥శ॥ 1198 నుండి 1262 వరకు సుదీర్ఘకాలం పాలించాడు. ఇతనికి పుత్ర సంతానం లేనందున కూతురైన రుద్రమదేవి క్రి.శ 1262 నుండి 1289 వరకు పాలించింది. మొదటి మహిళా చక్రవర్తిగా రుద్రమదేవి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. రుద్రమదేవి ప్రజలను కన్న బిడ్డలవలె చూసుకునేది. దానధర్మాలు చేసేది. ఈమె పాలనలో వర్తకం, వ్యవసాయం అభివృద్ధి చెందాయి.

6.

7.

8.

9.

10.

**ఇ) కింది ఏదైన ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, ప్రతి పదార్థం రాయండి.** **1×5=5**

11. నిరయంబైన, ................................వేయేటికిన్? (లేదా)

ఊరూరం జనులెల్ల..........................శ్రీకాళహస్తీశ్వరా!

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

సద్గోష్టి సిరియు నొసగును
సద్గోష్ఠియె కీర్తిబెంచు; సంతుష్టియునా
సద్గోష్ఠియె యొనగూర్చును
సద్గోష్ఠియె పాపములను చఱచు కుమారా!

12. సద్గోష్ఠి దేన్ని ఇస్తుంది?
13. కీర్తిని పెంచేది ఏది?
14. పాపములను పోగొట్టేది ఏది?
15. ఈ పద్యం ఏశతకంలోనిది
16. పద్య మకుఠం ఏది?

## III సృజనాత్మకత - వ్యక్తీకరణ (10 మార్కులు)

**అ) కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము.** **2×5=10**

17. "వసతుల కోసం వాస్తవాన్ని మరుస్తున్న జనుల జీవితాన్ని' నగరగీతం పాఠం ఆధారంగా వ్యాసం రాయండి?
18. మీ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం గురించి తెల్పుతూ లేఖ రాయండి?
19. విద్య యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ఏవేని ఐదు నినాదాలు రాయండి.

## Part-B

సమయం : 30ని॥

**II బాషాంషాలు (పదజాలం, వ్యాకరణం)** **(10 మార్కులు)**

**ఆ) కింది వానికి సరైన సమాధానం గుర్తును (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి.** **$20 \times {}^{1}/_{2} = 10$**

1. పూచెను గలువలు సరిగా విడదీసిన పదాలను గుర్తించండి. ( )

   అ) పూచెను+కాలువలు ఆ) పూచెను+కలువలు ఇ) పూచెన్+కలువన్ ఈ) పూచిన+కలువ

2. అకారానికి ఏ, ఐలు పరమైతే ఐకారం, ఓ,ఔలు పరమైతే ఔ కారం ఏకాదేశంగా వచ్చే సంధి ఏది. ( )

   అ) గుణసంధి ఆ) సవర్ణదీర్ఘసంధి ఇ) వృద్ధిసంధి ఈ) అత్వసంధి

3. "రమ్య+ఉద్యానములు" కలిపి రాయగా వచ్చే పదము ( )

   అ) రమ్యఉద్యానములు ఆ) రమ్యోద్యానములు ఇ) రమ్యద్యానములు ఈ) రమ్యద్యనములు

4. కింది వానిలో త్రికసంధి సరికాని పదాన్ని గుర్తించుము. ( )

   అ) అచ్చోట ఆ) ఇవ్విధము ఇ) వదాన్యము ఈ) ఎక్కాలము

5. "కాంతివార్ధులు"లో సమాసాన్ని గుర్తించండి ( )

   అ) సంప్తమి ఆ) ద్విగు ఇ) రూపక ఈ) ద్వంద

6. ద్వంద్వ సమాసానికి ఉదాహరణ గుర్తించుము ( )

   అ) నలుదిక్కులు ఆ) సీతజడ ఇ) భాషా సంస్కృతులు ఈ) ఇసుక గుండెలు

7. "బృహత్కార్యం" దీని విగ్రహవాక్యాన్ని గుర్తించండి. ( )

   అ) బృహత్తు అయిన కార్యం ఆ) బృహత్తునకు కార్యం

   ఇ) బృహత్తు కొరకు కార్యం ఈ) బృహత్తు అనెడు కార్యం

8. ఈ క్రింది వానిలో సమాసపదము గుర్తించుము ( )

   అ) పద్మాక్షి ఆ) పద్మాలక్షి ఇ) పద్మాలలో అక్షి ఈ) పద్మాఅక్షి

9. ఉపాధ్యాయుడు జ్ఞాన జ్యోతులను ప్రకాశింపజేస్తాడు. దీనిలో అలంకారం ఏది ( )

   అ) ఉపమా ఆ) రూపక ఇ) యమకం ఈ) లటానుప్రాస

10. నానార్ధాలను కలిగి ఉండే అలంకారం ఏది ( )

    అ) వృత్త్యను ప్రాస ఆ) చేకానుప్రాస ఇ) శేషాలంకారం ఈ) రూపకాలంకారం

11. చేకానుప్రాస అలంకార లక్షణం ( )

    అ) ఒకే అక్షరం పదం అనేకసార్లు రావడం ఆ) ఒకే పదం పాదాంతంలో రావడం

    ఇ) హల్లుల జంట అర్థభేదంతో రావడం ఈ) పదాలు తిరిగి తిరిగి రావడం

12. హిమాలయ శిఖరాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీనిలో అలంకారం ఏది ( )

అ) ఉత్ప్రేక్ష ఆ) ఉపమా ఇ) అతిశయోక్తి ఈ) యమకం

13. అంబటి పూడి వెంకటర్నతం కావ్యం రాశాడు. అంబటిపూడి వెంకటరత్నం అచ్చు వేయించాడు. దీనికి సరైన సంశ్లిష్ట వాక్యం ( )

అ) అంబటిపూడి వెంకటరత్నం కావ్యం రాశాడు అచ్చు వేయించాడు.

ఆ) అంబటి పూడి వెంకటరత్నం కావ్యం రాసి అచ్చు వేయించాడు.

ఇ) అంబటి పూడి వెంకటరత్నం కావ్యం రాస్తూ అచ్చు వేయించాడు.

ఈ) కావ్యం రాసి అచ్చు వేయించాడు. అంబటిపూడి వెంకటరత్నం

14. అక్క ఇంటి ముందు ముగ్గు వేసింది. సరైన కర్మణీ వాక్యాన్ని సూచించండి. ( )

అ) అక్కచే ఇంటి ముందు ముగ్గు వేయబడింది.

ఆ) అక్క వద్ద ముగ్గుతో ఇంటి ముందు వేసింది.

ఇ) అక్క వద్ద ముగ్గుతో ఇంటి ముందు వేసింది.

ఈ) అక్క ఇంటిముందు ముగ్గుతో వేసింది.

15. హర్షవర్ధన్ తాను రానని ధరణితో అన్నాడు. ప్రత్యక్ష కథనం గుర్తించుము. ( )

అ) హర్షవర్ధన్ తాను రాను అని ధరణితో అన్నాడు.

ఆ) ధరణితో అన్నాడు హర్షవర్ధన్ నేను రానని.

ఇ) హర్షవర్ధన్ తాను రానని అన్నాడు ధరణితో

ఈ) నేను రాను అన్నాడు హర్షవర్ధన్ ధరణితో

16. కింది వాటితో 'ఉత్పలమాల'కు సంబంధించని లక్షణమేది ( )

అ) పదవ అక్షరం 'యతి' స్థలం ఆ) మ, స, స, జ, త, త, గ

ఇ) నాలుగు పాదాలుంటాయి ఈ) ప్రతిపాదంలో 20 అక్షరాలుంటాయి

17. 'దానశీలము' పదమునకు సరిపోయే లఘు గురువులను గుర్తించండి. ( )

అ) U|U|| ఆ) ||U|| ఇ) U|||| ఈ) UU|||

18. '11'వ అక్షరం యతిస్థానంగాల గల పద్యమేది? ( )

అ) ఉత్పలమాల ఆ) చంపకమాల ఇ) మత్తేభం ఈ) శార్ధూలం

19. "ఉపజాతి" పద్యం కాని పద్యాన్ని గుర్తించండి. ( )

అ) తేటగీతి ఆ) ఆటవెలది ఇ) చంపకమాల ఈ) సీసం

20. "ఎన్నో అక్షరానికి ప్రాస వేస్తారు" గుర్తించండి. ( )

అ) రెండవ ఆ) మొదటి అక్షరం ఇ) 11వ అక్షరం ఈ) చివరి అక్షరం